క్లుప్తంగా

వినతిపత్రం అందజేత



జమ్మికుంట: పట్టణానికి చెందిన టీజీపీఏ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు అంబాల ప్రభాకర్ మానకొండూర్‌లో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేసిందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం సొంత భవనాలు ఏర్పాటు చేయాలని వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుడిసె పవన్‌కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మధు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నందం, జిల్లా అధ్యక్షుడు వెంకటస్వామి, మల్లేశం, ఆనంద్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



అనిల్

గన్నేరువరం: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జిగా ఎన్ఎస్‌యూఐ జిల్లా నాయకుడు, మండలకేంద్రానికి చెందిన దేశరాజ్ అనిల్ నియమితులయ్యారు. ఈ మేరకు జిల్లా ఇన్‌చార్జి థామస్, అధ్యక్షుడు మునిగంటి అనిల్ శనివారం ఉత్తర్వులు జారీచేశారు. పార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ గెలుపే లక్ష్యంగా తనవంతు కృషి చేస్తానని అనిల్ తెలిపారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర అధ్యక్షుడు బల్మూరి వెంకట్, నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

పంట కోత ప్రయోగం

ఇల్లందకుంట: మండల వ్యవసాయ అధికారి గుర్రం రజిత ఆధ్వర్యంలో వరిపంట కోత ప్రయోగం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పంటకోసే ముందు ఐదు మీటర్ల పొడవు, వెడల్పు కొలతలు తీసుకున్నట్లు తెలిపారు. తద్వారా పంట మొత్తం దిగుబడి తెలుసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ రాకేశ్, రైతులు పాల్గొన్నారు.

చెల్పూర్ వాసికి డాక్టరేట్



తిరుణహరి ప్రతిమ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని చెల్పూర్ గ్రామానికి చెందిన తిరుణహరి ప్రతిమ డాక్టరేట్ అందుకున్నారు. హన్మకొండ జిల్లా ఓగులాపూర్‌లోని కేర్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. రాజస్థాన్‌లోని ప్రసిద్ధ మేవార్ యూనివర్సిటీ నుంచి ఫార్మాస్యూటికల్ కెమిస్ట్రీలో డాక్టరేట్‌ను అందుకున్నారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి

మానకొండూర్ రూరల్: మండలంలోని కొండపల్కల, పచ్చునూర్‌లో శనివారం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ ప్రచారం నిర్వహించారు. రైతులతో చర్చించి బీజేపీకి ఓటువేసి గెలిపించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. పార్టీ జిల్లా కార్యదర్శి గుర్రాల వెంకట్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

విచారణ జరపాలి

హుజూరాబాద్‌రూరల్ : మండలంలోని చెల్పూర్ సర్పంచ్ నేరెళ్ల మహేందర్ గౌడ్ శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని దళిత కాలనీలో అత్యవసర పనుల కోసం సీడీపీ, ఏసీడీపీ, ఈజీఎస్ కింద పనులు చేపట్టేందుకు ముడిసామగ్రి తెప్పించుకున్నట్లు తెలిపారు. కానీ హుజూరాబాద్ ఏఈ ఎలక్షన్ కోడ్‌ను సాకుగా చూపుతూ పనులను నిలిపివేస్తున్నారని, పక్క గ్రామంలో మాత్రం పనులు చేయిస్తున్నారన్నారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరపాలని వినతిపత్రంలో కోరారు.

వ్యాసరచన పోటీల్లో ప్రతిభ



తిమ్మాపూర్: అలుగునూర్‌లోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రతిభ కేంద్రం (సీఓఈ)లో టాటా బిల్డింగ్ ఇండియా సంస్థ నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. తొమ్మిదో తరగతి విద్యార్థిని స్వప్న కుమారికి ప్రథమ, పదో తరగతి విద్యార్థులు ప్రణవశ్రీ, అనన్య ద్వితీయ, తృతీయ స్థానం సాధించారు. విద్యార్థులకు నిర్వాహకులు కిరణ్, శ్రీధర్ మనోజ్ సర్టిఫికెట్‌తో పాటు గోల్డ్, సిల్వర్ మెడల్స్‌ను అందించారు. ప్రిన్సిపాల్ దేవేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు పద్మ, రామ్‌సింగ్ పాల్గొన్నారు.

మద్యం పట్టివేత

సైదాపూర్: మండలంలోని జాగీర్‌పల్లిలో రూ.2240 విలువగల మద్యం సీజ్ చేసినట్లు ఎస్సై ఆరోగ్యం తెలిపారు. ఎల్లంపల్లికి చెందిన మెడబోయిన రాజయ్య సైదాపూర్ నుంచి మద్యం బాటిళ్లను తీసుకెళ్తుండగా పట్టుకున్నట్లు ఎస్సై తెలిపారు. రాజయ్యను తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

రోడ్లన్నీ గుంతలమయం

- అధికలోడ్‌తో వెళ్తున్న వాహనాలతో దెబ్బతింటున్న వైనం
- ఇబ్బంది పడుతున్న వాహనదారులు
- మరమ్మతు చేపట్టని అధికారులు



చిన్న ముల్కనూర్ వద్ద దెబ్బతిన్న రహదారి

చిగురుమామిడి: మండలంలోని ఆయాగ్రామాల్లో బీటీరోడ్లు నరకప్రాయంగా మారాయి. గుంతలు గుంతలుగా మారడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గతంలో పనులు చేపట్టిన కాంట్రాక్టర్ సంవత్సరం లోపు రీబీటీ లేదా గుంతలు పడిన చోట ప్యాచ్‌వర్క్ గాని చేపట్టాల్సి ఉంటుంది. కానీ కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు. సంబంధిత ఇంజినీరింగ్ శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

రద్దీగా రహదారి..

హుస్నాబాద్–కరీంనగర్ వెళ్లే ఆర్అండ్‌బీ రహదారి నిత్యం వాహనాలరాకపోకలతో రద్దీగా ఉంటుంది. కొండాపూర్–సుందరగిరి గ్రామాల మధ్య బీటీ రోడ్డు దెబ్బతినడంతో రాకపోకలకు తిప్పలు తప్పడం లేదు. చిన్నముల్కనూర్–కొత్తపల్లి గ్రామాల మధ్య సైతం బీటీరోడ్డు పూర్తిగా దెబ్బతింది. మండలకేంద్రం నుంచి –రేకొండ, బొమ్మనపల్లి–రేకొండ, చిగురుమామిడి–లంబాడిపల్లి, సీతారాంపూర్–పీచుపల్లి, గునుకులపల్లి స్టేజీ –ముదిమాణిక్యం, చిన్నముల్కనూర్–రామంచ, రామంచ–ముదిమాణిక్యం, చిగురుమామిడి–సీతారాంపూర్ పాటు పలుచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. దీంతో ఉదయం, రాత్రి వేళల్లో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు జంకుతున్నారు. అధికారులు ఇప్పటికైనా గుంతలుపడిన బీటీరోడ్లపై తక్షణమే మరమ్మతులు చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనదారులు కోరుతున్నారు.

ఇసుక అక్రమ రవాణా

గ్రానైట్ లారీలు అధికలోడ్‌తో వెళ్తుండటంతో కోట్లాది రూపాయలతో వేసిన రోడ్లు కొద్ది రోజులకే దెబ్బతింటున్నాయి. ఇందుర్తి, ముదిమాణిక్యం, రామంచ గ్రామాల నుంచి వెళ్లే మోయతుమ్మెద వాగు నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా యథేచ్ఛగా సాగుతుండడటంతో రోడ్లు దెబ్బతింటున్నాయి. వీటిపై నియంత్రణ లేకపోవడంతో ఇసుక ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లకు అడ్డూ అదుపులేకుండా పోతోంది. దీంతో రోడ్లన్నీ గుంతలమయమై ప్రయాణం నరకప్రాయంగా మారుతోందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు అధిక లోడ్‌తో వెళ్తున్న గ్రానైట్ లారీలు, ఇసుక ట్రాక్టర్లపై తగుచర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

నిధులు మంజూరయ్యాయి

హుస్నాబాద్–కరీంనగర్ ప్రధాన రహదారిని రీబీటీ వేసేందుకు రెండుకోట్ల నిధులు మంజూరయ్యాయి. కొండాపూర్ నుంచి సుందరగిరి వరకు, చిన్నముల్కనూర్ నుంచి కొత్తపల్లి వరకు నిధులు మంజూరయ్యాయి. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున పనులు ముందుకు సాగడం లేదు. మిగతా రోడ్లకు ప్రొసీడింగ్‌లు వెలువడ్డాయి.

– రాజశేఖర్ ఏఈ, ఆర్అండ్‌బీ, మానకొండూర్ డివిజన్

అరవై ఏళ్లలో చేసిందేమీ లేదు



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్

గంగాధర: అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని, రానున్న ఎన్నికల్లో తనను మరోసారి అవకాశం ఇవ్వాలని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు. మండలంలోని కాసారం గ్రామానికి చెందిన యువకులు శనివారం సర్పంచ్ దామోదర్ ఆధ్వర్యంలో పార్టీలో చేరగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అరవై ఏళ్ల పాలనలో కాంగ్రెస్ చేసిందేమీ లేదన్నారు. గతంలో గెలిచిన నాయకులు నియోజకవర్గ సమస్యల గురించి పట్టించుకోలేదన్నారు.

జంగ్ తెలంగాణ

కేసీఆర్‌తోనే రాష్ట్రాభివృద్ధి

చొప్పదండి: సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణలో అభివృద్ధి సాధ్యమని సీఎం కేసీఆర్‌ను ప్రజలు మూడో సారి ముఖ్యమంత్రిగా చూడాలని కోరుకుంటున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ అన్నారు. పట్టణంలోని 4,5,6, వార్డుల పరిధిలో శనివారం ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఎంపీపీ చిలుక రవిందర్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు లోక రాజేశ్వర్ రెడ్డి, ఆరెల్లి చంద్రశేఖర్ గౌడ్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

పేదల అభ్యున్నతి కోసమే పథకాలు

- ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి



మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: రానున్న ఎన్నికల్లో అవకాశమిస్తే నియోజవర్గంలో అభివృద్ధి చేసి చూపిస్తానని బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని నాగారం, నగురం, వావిలాల, పాపక్కపల్లి, పట్టణంలోని 9,10,11 వార్డుల్లో ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే తెలంగాణ పాలన ఢిల్లీకి వెళ్తుందన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు మేలు చేకూరేలా మేనిఫెస్టో రూపొందించారని, పేదల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిళి రమేశ్, పట్టణ కౌన్సిలర్లు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మోసం చేసేవారిని గ్రామాల్లోకి రానివ్వొద్దు

బీఆర్ఎస్ గుర్తుతో గెలిచి మోసం చేస్తూ, వేరే పార్టీలకు వెళ్లిన నాయకులను గ్రామాల్లోకి రానివ్వవద్దని పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. జమ్మికుంట జెడ్పీటీసీ శ్రీరామ్‌శ్యామ్ బీజేపీకి అమ్ముడుపోయారని ఆరోపించారు. అలాంటి నాయకులు ప్రచారానికి వస్తే అప్రమత్తంగా ఉండాలన్నారు. బీఆర్ఎస్ వేసి భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

హుజూరాబాద్‌రూరల్ : నియోజకవర్గ అభివృద్ధి జరగాలంటే బీఆర్ఎస్‌ను గెలిపించాలని నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని శాలపల్లి–ఇందిరానగర్, చెల్పూర్, రాజాపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రాష్ట్రాన్ని దేశంలోనే నెంబర్ వన్ గా నిలబెట్టారన్నారు. మాజీమంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్, ఎంపీపీ రాణి, సురేందర్, సదానందం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పట్టించుకోని బీజేపీ, బీఆర్ఎస్



సమావేశంలో మాట్లాడుతున్న అంజనేయులు

గంగాధర: పదేళ్లలో ఇక్కడ పనిచేసిన ఎమ్మెల్యేలు నియోజకవర్గానికి చేసిందేమి లేదని, ప్రజా సమస్యలు పట్టించుకోలేదని కాంగ్రెస్ బీసీసెల్ జిల్లా అధ్యక్షుడు పులి అంజనేయులు విమర్శించారు. మండలంలోని మధురానగర్‌లోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో రెండుసార్లు పోటీచేసి ఓడిపోయినా ప్రజల వెంటే ఉంటూ వారి సమస్యలపై నిరంతర పోరాటం చేసిన వ్యక్తి మేడిపల్లి సత్యం అన్నారు. రానున్న ఎన్నికల్లో మేడిపల్లికే అవకాశం ఇవ్వాలన్నారు. 2014లో గెలిచిన బొడిగ శోభ, 2018లో గెలిచిన సుంకె రవిశంకర్ ప్రజల సమస్యలు పట్టించుకోలేదన్నారు. సమావేశంలో నాయకులు మనోహర్, కోల ప్రభాకర్, బుచ్చయ్య, రాజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కరుణాకర్, తాళ్ల శ్రీనివాస్, సుదర్శన్, అంజయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

ప్రణవ్‌కు మద్దతుగా ప్రచారం



ప్రచారం చేస్తున్న పద్మశ్రీ

హుజూరాబాద్ : నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వొడితల ప్రణవ్ మద్దతుగా ఆయన తల్లి పద్మశ్రీ శనివారం పట్టణంలోని 5, 19, 27, 28,29 వార్డుల్లో ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కాంగ్రెస్‌కి ఓటువేసి ప్రణవ్‌ను గెలిపించాలని కోరారు. పార్టీ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరిస్తూ ప్రచారం కొనసాగించారు. ప్రచారంలో యువకులు, మహిళలు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న కవ్వంపల్లి

మానకొండూర్ రూరల్: మండలంలోని శ్రీనివాస్‌నగర్, జగ్గయ్యపల్లి, వెల్ది గ్రామాల్లో శనివారం కాంగ్రెస్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణ ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీ పథకాలను ఇంటింటా వివరించారు. శ్రీనివాస్‌నగర్–జగ్గయ్యపల్లికి చెందిన బీఆర్ఎస్ ఎంపీటీసీ రామాంజనేయులు, ఆయన అనుచరులతో కవ్వంపల్లి సమక్షంలో పార్టీలో చేరారు.

జమ్మికుంట: కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల ప్రణవ్ ఆధ్వర్యంలో కొత్తపల్లి చెందిన మాజీ జెడ్పీటీసీ వీరేశలింగం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో శుక్రవారం రాత్రి హైదరాబాద్‌లో కాంగ్రెస్‌లో చేరారు. పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని తెలిపారు. పట్టణ అధ్యక్షుడు వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సదయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ చైర్మన్ సలీం పాషా, ఎస్సీసెల్ చైర్మన్ ప్రభుదాస్, మడిపల్లి అశోక్, నాగేంద్ర, చిలువేరు రాజమౌళితోపాటు తదితరులు పాల్గొన్నారు.

మొన్న కాంగ్రెస్.. నిన్న గులాబీ గూటికి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: నామినేషన్ల ప్రక్రియ ప్రారంభంకావడంతో ఎన్నికల రసవత్తరం మొదలైంది. మండలంలోని మంగళపల్లి ఉపసర్పంచ్ పెద్దెల్లి సురేశ్ శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో తన అనుచరులతో కలిసి చేరగా ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం పార్టీలోకి ఆహ్వానించారు. ఒకరోజు గడవకముందే శనివారం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్ సమక్షంలో అనుచరులతో గులాబీ గూటికి చేరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలశాఖ అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ మినుపాల తిరుపతిరావు, సర్పంచ్ వెల్మ నాగిరెడ్డి, గాండ్ల లక్ష్మణ్, ఏనుగు స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలోకి నాయకులు



పార్టీలో చేరినవారితో ఎంపీ సంజయ్

శంకరపట్నం: మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు శనివారం మండలకేంద్రంలో ఎంపీ బండి సంజయ్, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆరెపల్లి మోహన్ సమక్షంలో బీజేపీలో చేరారు. మోకుదెబ్బ గౌడసంఘం సభ్యులు, ముదిరాజ్ సంఘం నాయకులు, కార్యకర్తలు పార్టీలో చేరారు. కార్యక్రమంలో మండలనాయకులు మహిపాల్, శివ, కృష్ణ, రమేశ్, తిరుపతి, ప్రవీణ్, వెంకటేశ్, కార్తీక్, నరేశ్, వినయ్, అరవింద్, పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

జమ్మికుంట: మండల జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ హనుమకొండ జిల్లాలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధర్మారావు నివాసంలో శుక్రవారం రాత్రి బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

బీఆర్ఎస్‌తోనే రైతుల సంక్షేమం



ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

గన్నేరువరం: బీఆర్ఎస్‌తోనే రైతులు, పేదప్రజల సంక్షేమం సాధ్యమని ఆపార్టీ నాయకులు అన్నారు. శనివారం మండలకేంద్రంలోని పలుగ్రామాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు ప్రచారం నిర్వహించారు. మూడోసారి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుబంధు, పింఛన్లు, తెల్లరేషన్ కార్డున్న ఉన్న వారికి బీమా అందించనున్నట్లు తెలపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు గంప వెంకన్న, ఉపసర్పంచుల ఫోరం మండలఅధ్యక్షుడు వెంకటేశ్వర్లు, కులు మన్మోహన్‌రావు, రవి, సుధాకర్, ప్రభాకర్, లింగారెడ్డి, ప్రశాంత్, కుమార్, తదితరులు పాల్గొన్నారు.

అవకాశమిస్తే అభివృద్ధికి కృషి



ప్రచారం చేస్తున్న బొడిగె శోభ

గంగాధర: మండలంలోని వెంకటాయిపల్లి, చర్లపల్లి, కొండాయిపల్లి, కుర్మపల్లి, ర్యాలపల్లి తదితర గ్రామాల్లో బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బొడిగె శోభ శనివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో తనకు అవకాశం ఇస్తే గ్రామాల అభివృద్ధికి కృషిచేస్తానన్నారు.

పేదల సంక్షేమానికే ఆరు గ్యారంటీలు

గన్నేరువరం: పేదల సంక్షేమానికే కాంగ్రెస్ ఆరు గ్యారంటీ పథకాలను ప్రవేశపెట్టిందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి బొడ్డు సునీల్ అన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్‌రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు చింతల శ్రీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో శనివారం గన్నేరువరంలో ఆపార్టీ అభ్యర్థి కవ్వంపల్లి సత్యనారాయణకు మద్దతు ప్రచారంగా చేపట్టారు. బీఆర్ఎస్ ఇచ్చిన హామీల అమలులో విఫలమైందని విమర్శించారు. రైతులు, మహిళలు, యువకుల, నిరుద్యోగుల సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, సంపత్‌రెడ్డి, పర్శరాం, శ్రీకాంత్, మంగారపు అనిల్, సతీశ్, ప్రశాంత్, శ్రీమాన్ సాయి పాల్గొన్నారు.

అభివృద్ధి శూన్యం

సైదాపూర్: పదేళ్లు అధికారంలోకి ఉండి నియోజకవర్గంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ చేసిన అభివృద్ధి ఏమీలేదని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంత సుధాకర్ విమర్శించారు. శనివారం ఆయన మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గర్రెపల్లిని గ్రామ పంచాయతీ చేయాలని తెలిపిన గ్రామస్తులతో గర్రెపల్లి ఎక్కడ ఉందన్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, కాంగ్రెస్ అభ్యర్థి పొన్నం ప్రభాకర్‌కు నియోజకవర్గంపై అవగాహన లేదనడం అర్థరహితమన్నారు. మండలంలో పార్టీలకతీతంగా పొన్నంకు మద్దతు తెలుపుతున్నారన్నారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

శంకరపట్నం : ప్రశాంత వాతావరణంలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని హుజూరాబాద్ రూరల్ సీఐ సంతోష్ అన్నారు. లింగాపూర్, మెట్‌పల్లి గ్రామాల్లో శనివారం ప్రజలకు అవగాన కల్పించారు. ఎన్నికల కోడ్‌నుఉల్లంఘిస్తే సమాచారమివ్వాలని, ఎన్నికల నియమావళిని పాటించాలన్నారు. ఎస్సై లక్ష్మారెడ్డి, గ్రామస్తులు, తదితులు పాల్గొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి

గన్నేరువరం: మండలంలోని పలు గ్రామాల్లో ఐకేపీ, డీసీఎంఎస్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏవో కిరణ్మయి తెలిపారు.మండలకేంద్రంలోని రైతువేదికలో ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాల నిర్వాహకులు, రైతులతో శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు కలుగకుండా కొనుగోళ్లు చేపట్టాలని తెలిపారు. తహసీల్దార్ భిక్షపతి, ఏపీఎం లావణ్య, రైతులు పాల్గొన్నారు.

పదేళ్లలో ఎంతో అభివృద్ధి చేశాం

- హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీశ్‌కుమార్



బతుకమ్మతో ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే

చిగురుమామిడి: పదేళ్లలో హుస్నాబాద్ నియోజకవర్గాన్ని వేలకోట్లతో ఎంతో అభివృద్ధి చేసినట్లు హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. శనివారం మండలంలోని నవాబుపేట్, గాగిరెడ్డిపల్లి, గునుకులపల్లి, ఓగులాపూర్, ఇందుర్తి, లంబాడిపల్లి, సీతారాంపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఇంటింటికీ మిషన్ భగీరథ నీరు, మిషన్ కాకతీయతో చెరువులను అభివృద్ధి చేసి సాగునీరందించామన్నారు. నియోజకవర్గంలోని ఏడు మండలాల్లోని అన్ని గ్రామాల్లో అంతర్గత రోడ్లు, పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, గురుకుల పాఠశాలలు, మోడల్ స్కూళ్ల ఏర్పాటుతో పాటు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తిచేసినట్లు చెప్పారు. మూడోసారి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీపీ కొత్త వినీతారెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్, మండలపరిషత్ ఉపాధ్యక్షుడు భేతి రాజిరెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ జంగ వెంకటరమణారెడ్డి, మాజీ ఎంపీపీ అందె సుజాత, హుస్నాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రామోజు రజిత, బీఆర్ఎస్ జిల్లా నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, కృష్ణమాచారి, జిల్లా రైతుబంధు కమిటీ సభ్యుడు సాంబారి కొంరయ్య, సర్పంచు, ఎంపీటీసీలు, గ్రామశాఖల అధ్యక్షులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పథకాలను ప్రజలకు వివరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న జీవీఆర్

మానకొండూర్: బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మేనిఫెస్టోపై ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, సుడాచైర్మన్ జీవీ రామకృష్ణారావు అన్నారు. శనివారం మండలంలోని శంషాబాద్, జగ్గయ్యపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్యకర్తలు సమన్వయంతో పనిచేసి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో జెడ్పీటీసీ శేఖర్‌గౌడ్, నాయకులు సతీశ్ రెడ్డి, రాజయ్య, సంపత్, బాలయ్య, రాజయ్య, శ్రీనివాస్‌గౌడ్, ఐలయ్య, కోమల, వేణుగోపాల్, మహేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే రూ.2లక్షల రుణమాఫీ



మాట్లాడుతున్న మేడిపల్లి సత్యం

చొప్పదండి: కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేస్తుందని ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం అన్నారు. మండలంలోని కోనేరుపల్లి, రుక్మాపూర్, కొలిమికుంట, సాంబయ్యపల్లి, గుమ్లాపూర్ గ్రామాల్లో గడప గడపకూ కాంగ్రెస్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను మర్చిపోయారని, తనను గెలిపిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, సత్యప్రసన్నా రెడ్డి, ముద్దం తిరుపతి గౌడ్, అశోక్, గంగయ్యగౌడ్, సుధాకర్ గౌడ్, రాజేందర్, రంగన్న, రాములు, రమేశ్ గౌడ్, తదితరులు పాలొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు

వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు

శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

కరీంనగర్ జిల్లా :

9951602933, 9951602958, 9951602824

Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి

మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా, లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.

రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నం.: 1800 425 9899